634) దేసాక్షి / ఆభోగి

ప|| పుట్టుగు నీయధీనమే భోగము నీయధీనమే | అట్టి యీభావనకు నరుదయ్యా నాకు ||

చ|| కాననట్టుండ వచ్చు నీకల్పితసుఖదుఃఖాలు | మేను మోచి మీయాజ్ఞ మీరవచ్చునా |
నానాజీవులు వడేనాలిఘోరములు చూచి | దీనికెంత వగతువో దేవ నీచిత్తానను ||

చ|| తొట్టినపాపపుణ్యాలు తొల్లె నీపంపులే | పుట్టినమీమాయలెల్లా బోదొబ్బేమా |
వొట్టుకొన్న జీవులు వొరయచుండగ జూచి | యెట్టు నీవొంచేవో యీవేదన కిపుడు ||

చ|| చెచ్చెర యీజన్మములు శ్రీవేంకటేశ్వర నీవే | యిచ్చినవి నీతోడ నెదురాడేమా |
విచ్చలు మావంటివారినేరుపునేరాలు చూచి | వచ్చి నే శరణనగా సహించుకోవలసె ||